కథ

## గ్లోబల్ హాస్పటల్స్ - ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక

కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన శృంగార కథ


# ఈ రేయి తీయనిది

స్నిగ్ధ

చెప్పలేనంత టెన్షన్‌గా వుంది కోసల్‌రాంకి. పైన అయిదో నంబరులో సీలింగ్ ఫ్యాన్ తిరుగుతోన్నా రింగుల జుత్తులోనుంచి చుక్క చుక్కగా కారుతున్న చెమట సిల్కు లాల్చీని తడిపేస్తోంది. మంద్రంగా వినిపిస్తోన్న రేడియోలో పాట "ఈ రేయి తీయనిది... ఈ చిరుగాలి మనసైనది" అతని మనసులో కొంత ఉద్రేకం, మరింత ఆందోళనా రేకెత్తిస్తోంది.

పాన్పుమీద మల్లెల్నీ, గులాబీల్నీ, పూవులోని మకరందాన్నీ గ్రోలుతున్న తుమ్మెదలా డిజైన్ చేసింది మరదలు చిత్కళ. 'థర్డ్ ఎక్స్‌ప్రెషన్' తన పరిమళాన్ని నెమ్మదిగా కదులుతున్న తెరల్లోంచీ పలకరిస్తోంది. వెండి పళ్లాల్లో అమర్చిన స్వీట్లూ, పళ్లూ, ఈ రాత్రికి తమతో పనేమిటిలే అనుకుంటూ నిట్టూరుస్తున్నాయి. విదియనాటి చందమామ, చుక్కలతో మేలమాడుతూ మబ్బులమాటున దాక్కుంటుంటే, తొలిరాత్రి అనుభవం ఎలా వుంటుందో వూహించుకుంటూ కిటికీలోంచీ బైటకి






'రహనా హై తేరే దిల్ మేఁ'తో బాలీవుడ్‌లోకి వచ్చిన దియామిర్జా, తరువాత 'దీవానాపన్, తుమ్ కో న భూల్ పాయేంగే'ల్లో చేసినా అవి ఫ్లాపయ్యాయి. రామ్ గోపాల్ వర్మ చిత్రం 'దమ్'తో పాటు 'ప్రాణ్ జాయే పర్ శాన్ న జాయే' కూడా దిక్కు లేకుండా పోవటంతో, ఇహనిప్పుడు ఓ కామెడీ రోల్ చేస్తున్నదిట. ఇప్పుడు చేస్తున్న చిత్రం కోయీ 'మేరే దిల్ మేఁ హై.' "నాకు కంఫర్టబుల్‌గా అనిపిస్తేనే ఏ చిత్రంలోనైనా చేస్తాను. బిపాశ, మల్లిక, ప్రియంక, లారల్లాగా బికినీలు వేసుకునే స్ట్రక్చర్ కాదు నాది. ఓ మంచమ్మాయి ఇమేజ్ నాకుంది. అందరిలా కాక విడిగా వుండాలనేదే నా కోరిక" అంటూంది దియ. చూద్దాం.

చూస్తున్నాడు కోసల్‌రాం.

మెత్తని అడుగుల సవ్వడికి ఇటు తిరిగాడు కోసల్. వెండి గ్లాసునిండా పాలతో, లేత పసుపురంగు చీరకట్టుకుని పోతపోసిన స్వర్ణసుందరిలా లహరి. ఎప్పుడు వచ్చిందో ఏమో, ఆమె వెనుకే మూసుకుని వున్న తలుపులు.

ఇప్పుడేం చేయాలి? ఎలా పలకరించాలి? సినిమాల్లోలా దగ్గరకు వెళ్ళి, మంచం దగ్గరికి తీసుకువస్తే, ఊహు! మరీ పాతకాలం మనిషి అనుకుంటుందేమో.

"రావోయ్" అంటూ ఇక్కడికే పిలిస్తే,

ప్చ్. ఈ అనుభవం కోసం ఇన్నేళ్ళుగా ఎదురుచూస్తుంటే, ఇప్పుడేమో ఒక్క ఐడియా తట్టి చావడం లేదు. అందుకే, ముందునుంచీ ఒకరికొకరు పరిచయం వుండాలి. తమకు పెళ్లిచూపులు కూడా లేవు. అమ్మా, నాన్నా "యస్" అనగానే తను అమెరికానుంచీ ఎగురుకుంటూ వచ్చి తాళి కట్టేశాడంతే, ఒకేరోజు ముందు రాగలిగాడు పెళ్లికి. అందుకే పెళ్లిపీటలమీద చూడటమే ఆమెని.

"సాంప్రదాయంగా వుండి, మామూలుగా చదువుకున్న అమ్మాయి అయితే చాలు, అందంగా వుండి, పెద్దజడ వున్నట్లయితే బాగుంటుంది" అంటూ తను మెసేజ్ ఇవ్వగానే ఈ సంబంధం కుదిర్చారు తల్లీ తండ్రీ. తను ఊహించినదాని కన్నా ఎన్నో రెట్లు లావణ్యవతి లహరి. ఆ కనురెప్పల మాటున దాక్కోవాలనిపించింది కోసల్‌కి పెళ్లిపీటలమీద మెని చూస్తూనే. పాణీ గ్రహణం సమయంలో తగిలిన పొడవాటి చేతివేళ్ల స్పర్శ ఎంతో అపురూపంగా వుంది. ప్రొద్దున పురోహితుడు బిందెలో ఉంగరం వేసి ఇద్దర్నీ తీయమని అడిగితే, ఎవ్వరూ చూడకుండా ఆమె వేళ్లతో తన వేళ్లు ముద్దాడాయి. అల్లరిగా గిల్లాయి. తన చిలిపితనానికి, ముసిముసి నవ్వులు నవ్విన ఆ పల్చటి పెదవులు, సిగ్గుతో ఎరుపెక్కిన పాలబుగ్గలు. ఓహ్! లహరి ఓ అపురూప చిత్రం. అజంతా శిల్పం. తన సొంతం. ఎన్నో సినిమాలు చూశాడు, పుస్తకాలు చదివాడు కానీ, ప్రాక్టికల్స్ దగ్గర కొచ్చేసరికి అమెరికా అబ్బాయి కూడా అసలు సిసలు అమాయక చక్రవర్తి అయిపోయాడు కోసల్.

ఇంకా అక్కడే నిల్చుని వుంది లహరి, చెక్కిన శిల్పంలా.

"రా! లహరీ!" దగ్గరగా వెళ్లాడు కోసల్. పాలగ్లాసు అందుకున్నాడు. పాలతో పాటే చేతిని కూడా అందుకుని పాన్పు దాకా తీసుకొచ్చాడు.

అలంకరించిన మంచం చూడగానే, గిరుక్కున వెనుదిరిగింది లహరి. పొడవాటి పూలజడ కోసల్‌రాం చుట్టూ తిరిగి, తిరిగి తన స్థానానికి వచ్చింది.

"అరె! ఏమయింటి? దా! కూర్చో." మంచం మీద కూర్చోబెట్టబోయాడు ఆమెని.

"ఊహు! నాకు భయంగా వుంది. నేను బైటికి వెళ్లిపోతాను."

నవ్వొచ్చింది కోసల్‌కి. తనే గాభరా పడిపోతున్నాడు. అలాంటిది ఆమెని సముదాయించవలసిన పరిస్థితి.

"ఎందుకు భయం? నేనేమైనా పెద్దపులినా? పాపం, కొంచెం అందగాణ్ణే కదా!"

"కాదు. నాకు ఈ ప్రోగ్రామ్ అంటే భయం. ప్లీజ్. నేను వెళ్లిపోతాను." తలుపు దగ్గరకు పరుగెత్తింది.

అర్థం కాలేదు కోసల్‌రాంకి.

"అరె! లహరీ! నా మాట విను. బయటంతా బంధువులున్నారు. చాలా అబ్సర్డ్‌గా వుంటుంది. ఒకసారిలా కూర్చో!"

ముళ్లమీద కూర్చున్నట్లుగా కూర్చుంది లహరి.

నల్ల ద్రాక్షపళ్లను ఆమె నోటికి అందిస్తూ, దగ్గరగా వెళ్లిన కోసల్ నుంచి దూరంగా జరిగింది లహరి.

"ఓకే. ఓకే. నిన్నసలు తాకను. సరేనా!" అపనమ్మకంగా చూసింది.

"ఇదుగో ఈ స్వీట్ తిను" కాకినాడ కాజా ఒకటి ఆమెకిచ్చాడు. మొహమాటంగా అందుకుని మునిపంట కొద్దిగా కొరికింది దాన్ని. ఆమె చేతిలోంచి దాన్ని లాక్కుని తను తినేసాడు కోసల్.

"అబ్బ! ఇంత అద్భుతంగా వున్న స్వీట్ నేను జీవితంలో తినలేదు. తెలుసా!" నిర్ఘాంతపోయి చూస్తోన్న లహరితో అన్నాడు.

"ఎందుకంటే, ఆ స్వీట్‌కి నీ అధరామృతం సోకింది మరి" చెప్పాడు.

నవ్వింది లహరి. వెన్నెల ఓసారి ఆమె సొట్టబుగ్గల్లో కురిసింది.

"నేనేం చెయ్యనన్నాను కదా! హాయిగా, ఫ్రీగా కూచో," పందిరి మంచం కోడుకి జారగిలబడి అన్నాడు కోసల్.

గోడకి ఆనుకుని తమలపాకుల్లాంటి పాదాలకి తొడిగిన వెండి మువ్వల్ని సవరిస్తూ, తలదించుకుని కూర్చుంది లహరి.

తను గనుక ఓ చిత్రకారుడయితే ఎంత బాగుండేదో, ఈ వయ్యారం అంతా కాన్వాస్ మీద ప్రింట్ చేసేసేవాడు. ఎదిగీ ఎదగని ఎద ఒంపుల మధ్య నుంచీ నడుం ఒంపులో సేద దీర్చుకుంటోంది ఒత్తైన నల్లని జడ. ఒంకులు తిరిగి జడలో ఒదిగిన పూల బాలలు అపుడపుడే విచ్చుకుంటూ మత్తుగా, గమ్మత్తుగా తనని చూసి వెక్కిరిస్తున్నట్లనిపించింది కోసల్‌కి.

ఎర్రటి పారాణి అద్దిన పచ్చని పాదాలు. కాలి వేళ్ల మీద మట్టెల్ని ముద్దాడాలన్న కోరికను బలవంతంగా ఆపుకుంటున్నాడు కోసల్.

"లహరీ" మృదువుగా పిలిచాడు. తలెత్తింది లహరి.

"నేనంటే ఇష్టమే కదూ!"

"ఔనన్నట్లు విశాల నేత్రాల్ని మరింత విప్పార్చి, కన్రెప్పల్తోనే జవాబిచ్చింది".

"నాకు కూడా నువ్వెంత నచ్చావో మాటల్లో చెప్పలేను. తెలుసా!"

చేతల్లో చెపుతాడేమో అన్న జంకుతో మరికొంత దూరం జరిగింది లహరి.

"సరే! నాతో అమెరికా వచ్చేస్తావు కదా! అక్కడంతా చాలా సోషల్‌గా వుంటారు. నీలా బిడియంగా వుండే వాళ్లని భలే ఏడిపిస్తారు."

"అలా అయితే నేనెక్కడికీ రాను." బుంగమూతి పెట్టింది లహరి.

"ఐసీ! అయితే నేనూ అమెరికా వెళ్లను. ఎంచక్కా ఇద్దరం ఈ మంచంమీదే, ఇలాగే దూరం దూరంగా కూచుని శేషజీవితం గడిపేద్దాం. ఏం! సరేనా!" మాట తప్పాడు.



### నేహ హంగామా

'కయామత్' చిత్రంలో బికినీలేసుకుని గుర్తింపు పొందిన నేహాధూపియా, ఇప్పుడు రెండో చిత్రం 'జూలీ'తో మరో సంచలనం సృష్టించబోతున్నది. ఇందులో ఓ సెక్స్ వర్కర్ పాత్ర చేస్తున్న నేహను బాగా సన్నబడమన్నాడట నిర్మాత దీపక్ శివ్‌దసానీ. పదహారేళ్ల మామూలు అమ్మాయిని విధి ఎలా ముంబయికి చేరుస్తుందో చెప్పే కథ 'జూలీ' చిత్రం. బికినీ గర్ల్‌గా కాక ఎమోషనల్ లేడీగా, ఓ నటిగా నేహను ఇందులో చూడొచ్చు.

కోసల్, లహరి ముంగురుల్ని సవరించసాగాడు.

ఏమీ అనలేదు లహరి.

"సరే! నీ హాబీస్ ఏమిటీ? ఇంటర్మీడియట్‌లోనే చదువు ఎందుకు ఆపేశావ్?"

"ఏమో! నాకు చదువుకోవాలనిపించలేదు. హాయిగా కథల పుస్తకాలు చదువుకోవడం ఇష్టం నాకు, ఇంకా పిండివంటలు చెయ్యడం, హ్యాండీక్రాఫ్ట్స్ నాకు భలే సరదా. ఇదిగో ఈ గదిలో కిటికీలకున్న కర్టెన్లన్నీ నేను ఎంబ్రాయిడరీ చేసినవే." కాస్త బిడియం తొలిగింది లహరికి.

"బ్యూటిఫుల్. నాకూ ఈ హ్యాండ్ వర్క్స్ అంటే చాలా ఇష్టం. నీ అంత అందంగా వున్నాయి, నువ్వు కుట్టిన ఈ చిలకలు" ఆప్లిక్ వర్క్ చేసిన కర్టెన్‌ను చూస్తూ అన్నాడు కోసల్ మెచ్చుకోలుగా.

"ఇదిగో ఈ పైట కొంగు చూడండి. ఇదీ నేను పెయింట్ చేసిందే. అతని ఒడిలో పడేట్లు కొంగు పరచింది లహరి. లేత పసుపు చీరమీద, ఓ గొల్లపిల్ల గడ్డిపరకలు తినిపిస్తోంది లేడిపిల్లకి. భుజంమీద గడ్డిమోపు, తలమీద వాలిన రామచిలక, బ్యాక్ గ్రౌండ్‌లో దూరంగా వున్నట్లు అనిపించే గుడిసెలు, పెంకుటిళ్లు వగైరా పల్లెసీమలోని పరిసరాలు. ఓ అందమైన పల్లెటూర్ని మొత్తంగా ఆవిష్కరించిన ఆ చిన్ని కాన్వాస్‌కి, ఏ చిత్రకారుడి చిత్రం సాటి రాగలదు అనిపించింది కోసల్‌కి.

"మార్వలస్" మనస్ఫూర్తిగా అన్నాడు దృష్టిని చీరమీద నుంచి ఆమె వైపుకు తిప్పుతూ.

పైట సడలి అతని ఒడిలో పడి, పాలకడలి ఆమె గుండెల్లో పొంగిన సంగతి, పాపం, ఆమెకి తోచనే లేదు. బంగారు రంగు మెడనుంచి క్రిందికి జారిన నగలు, ఆమె పసిమి ఛాయ ముందు వెలవెలాబోతున్నాయ్. అసూర్యం పశ్యలాంటి అందాలు దీపకాంతిలో మెరిసిపోతూ, అతణ్ణి రారమ్మన్నాయి. అతని చూపుల్ని గ్రహించిన లహరి, సిగ్గుగా పైట కప్పుకుంది.

"దాచిన దాగదు సొగసు, ఆ దాగుడుమూతలు వలదూ" రేడియోలో పాట మారింది.

"ఊఁ. సరే! నీకు కథలు కూడా ఇష్టమా" అడిగాడు.

"చాలా. ఇప్పటికీ చందమామ కథలంటే ఎంతిష్టమో!"

"మనిద్దరివీ, అన్నీ ఒకే రకం టేస్టులు. హాయిగా ఈ రాత్రికి కథలు చెప్పుకుందాం. ఓ.కె."

"ఊఁ"

మెత్తని దిండుమీద తలాన్చి,

"రా లహరీ! నువ్వూ పడుకో." పక్కన చోటు చూపించాడు.

"ఊహు" తల అడ్డంగా తిప్పింది.

"నేనేం చెయ్యను. జస్ట్ కథ చెప్తానంతే." నమ్మకంగా అన్నాడు కోసల్.

మంచానికి చివరగా, అతనికి దూరంగా ఒత్తిగిలింది లహరి.

ఆమెను అస్సలు పట్టించుకోనట్లు, కళ్లు మూసుకుని కథ చెప్పడం మొదలెట్టాడు కోసల్.

"ఇది నేనెప్పుడో విన్న కథన్నమాట. అనగానగా ఓ రాజ్యంలో రాజుగారున్నారు. ఆయనకు ఒకే కొడుకు. పేరు రాజసింహుడు. వాడికి పెళ్లీడొచ్చింది. సరే! ఇక పెళ్లి చేసేద్దాం అనుకున్నారు- రాజా, రాణీ. కానీ,

రాజసింహుడికి, రాజరికపు పిల్ల అక్కర్లేదు. అందంగా అపూర్వంగా వుండాలి, అచ్చం నీలాగా."

నవ్వింది లహరి అతని మెచ్చుకోలుకి.

కొంచెం జరిగాడు కోసల్.

"అన్నాడు కదా! నాన్నా! నాకు కావాల్సిన పిల్లను నేనే ఎంచుకుంటాను. దేశాటన చేసి వస్తాను. అనుమతి ఇవ్వండి. నాక్కాబోయే రాణిని ఎంచుకునే స్వాతంత్ర్యం నాకివ్వండి అని."

"ఊఁ. ఆ తర్వాత?" తన కాళ్లకు తగుల్తున్న అతని పాదాల్ని దూరం జరిపింది.

"రాజుగారేమంటారూ? ఒక్కగానొక్క వంశాంకురం. వాడి మాట కాదనలేక. సరే నాయనా! నీ ఇష్టం అన్నారు. రాజసింహుడు ఓ మంచి గుఱ్ఱం, పెద్ద కరవాలం తీసుకుని బయల్దేరాడు. చూశావా! మగవాళ్లు, ఆడవాళ్లకోసం ఎంత కష్టానికి ఒడిగడతారో" వెన్నముద్దల్లాంటి ఆమె భుజాలమీద చేతులు వేశాడు కోసల్, చాలా మామూలుగా.

"ఇలా అయితే నేను కథ వినను." విసురుగా అతని చేతులు తీసేసి లేచి కూర్చుంది లహరి.

"ఓఁ! సారీ! సరే కథ విను. యువరాజు ఇంట్లోనుంచి ఒక్కడే బయల్దేరాడు. రాజ్యం దాటాడు. పొలిమేరలు దాటాక పల్లెటూళ్లు దాటాడు. ఇంకా అలాగే సాగిపోతూ, పోతూ అడవి సరిహద్దుల్లోకి వచ్చేశాడు. అక్కడ ఓ పెద్ద మడుగు. బాగా అలిసిపోయాడు కదా, అందుకని కాస్త విశ్రాంతి తీసుకుందాం అనుకుని గుఱ్ఱాన్ని పచ్చికలో వదిలి హాయిగా స్నానం చేద్దాం అనుకున్నాడు." ఆగాడు కోసల్.

"ఊఁ! తర్వాతేమయింది" ఆత్రంగా ముందుగు జరిగింది లహరి.

"ఆగు మరీ. మరీ ఉక్కపోతగా వున్నట్లుంది కదూ ఈ గదిలో" తొడుక్కున్న సిల్కు లాల్చీని పైకి లాగేస్తూ అన్నాడు. విశాలమైన వక్షస్థలం మీద గుబురు, గుబురుగా వున్న చిట్టడివిని, కండలు తిరిగిన బాహువుల్ని ఓసారి చూసి, అంతలోనే చూపులు తిప్పుకుంది లహరి.

"నీకు చిరాగ్గా లేదా అభ్యంతరం లేకపోతే ఆ అడ్డంకుల్ని తీసేయ్" కాజువల్‌గా అన్నాడు.

"ఊహుఁ! నాకు అస్సలు చిరాగ్గా లేదు. కొంచెం చలిగా కూడా వుంది." గుండెలమీద చేతుల్ని అడ్డుపెట్టుకుంటూ అంది.

"నీ ఇష్టం. కథ విను. రాజసింహుడు హాయిగా స్నానం చేసి, చెట్లకున్న పళ్లూ, ఫలాలూ కోసుకుని తిని, ఓ చెట్టు కింద కూర్చున్నాడు. ఇంతలో..." లహరి భుజం మీదికి తల ఆన్చి ఆపాడు.

"ఊఁ! అప్పుడు."

"అప్పుడే! చెట్లు నడుమ నుంచీ ఏదో శబ్దం వినిపించింది యువరాజుకి. ఏవిటబ్బా అనుకుని అటు చూసేసరికి" కథ చెప్తూనే కొంగు జార్చాడు కోసల్.

"ఏం కనిపించిందీ?"

"ఓ బుజ్జి చెవులపిల్లి. గులాబీరంగులో ఎంత బావుందో! తొంగి, తొంగి చూస్తోంది యువరాజుని. ముద్దొచ్చేస్తోంది అతనికి. ఎలా అయినా సరే దాన్ని పట్టుకోవాలీ అనుకున్నాడు. దాని దగ్గరికి పరిగెత్తేసరికి, అది కాస్తా పారిపోయింది." లహరి తనువీణని శృతి చేస్తున్నాయి అతని వేళ్లు.

"అయ్యయ్యో! పోన్లే. మంచిదయింది. లేకపోతే ఆ బంగారు కుందేల్ని, చంపి

(తరువాయి 57వ పేజీలో)

మీ సంపూర్ణ ఆరోగ్యం కోసం

మా సమిష్టి కృషి



ఉదరకోశం, కాలేయ వ్యాధుల చికిత్సలో భారత దేశంలోనే అతి పెద్దదైన గ్లోబల్ హాస్పిటల్స్. ఆంధ్రప్రదేశ్‌లో కాలేయ మార్పిడి ఆపరేషన్లు చేసే ఏకైక సంస్థ. ఉన్నత శ్రేణికి చెందిన, అపార అనుభవం ఉన్న ప్రత్యేక వైద్యులకు నిలయం ఇది. అత్యున్నతమైన ఆపరేషన్ థియేటర్లు, ఇంటెన్సివ్‌కేర్ యూనిట్ మరియు ల్యాబరేటరీ సేవలను ఒకే చోట అందించే ప్రత్యేక కేంద్రం గ్లోబల్ హాస్పిటల్స్.

మెడికల్ గ్యాస్ట్రో & సర్జికల్ గ్యాస్ట్రో బృందం

మా ప్రత్యేక సేవలు

అత్యున్నత అర్హతలు కలిగిన ఉదరకోశవ్యాధుల నిపుణులు రోజంతా అందుబాటు

ఎండోస్కోపీ / డైలటేషన్స్, కొలనోస్కోపీ / పాలిప్ రిసెక్షన్స్ ఇ ఆర్ సి పి. పాంక్రియాటిక్ & బిలియరీ ఎండోథెరపీ వర్చువల్ కొలనోస్కోపీ / మొటిలిటీ స్టడీస్ అల్ట్రాసౌండ్ / సి టి / సి టి ఎంటిరోక్లయిసిస్ వైరల్ మార్కర్స్ / ఆటో ఇమ్యూన్‌మార్కర్స్

ల్యాప్రోస్కోపిక్ సర్జరీలు

• గాల్‌బ్లాడర్ స్టోన్స్ (పిత్తాశయంలో రాళ్లు) • హెర్నియా (గిలక) • అపెండిసెక్టమీ • అన్ని ఆధునాతన ఆపరేషన్లు

కోలోరెక్టల్ సర్జరీలు

• ఫిస్ట్యులా, పైల్స్(మొలలు) • స్పింక్టర్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సేవింగ్ • పౌచ్ సర్జరీ • కొన్సర్ సర్జరీలు

అప్పర్ జి ఐ సర్జరీలు

• రాడికల్ గ్యాస్ట్రెక్టమీ • ఈసోఫ్యాగక్టమీ • రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ • ఒబెసిటీ సర్జరీ

అవయవాల మార్పిడి

• కాలేయం • మూత్రపిండాలు • బోన్‌మ్యారో (మూలుగ)

హెపటో బిలియరీ ప్యాంక్రియాటిక్ సర్జరీలు

• కాలేయం సర్జరీ • ప్యాంక్రియాస్ సర్జరీ • బిలియరీ సర్జరీ



డా॥ ఎస్. సి. సమాల్
M.D, D.M. (Gastro)..
మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు



డా॥ ధర్మేష్‌కపూర్
M.D., D.M., MRCP (UK).
హెపటాలజిస్టు



డా॥ కె. రవీంద్రనాథ్
M.S., FRCS (Edin). FRCS (Glasg)
ల్యాప్రోస్కోపిక్ సర్జన్ & సర్జికల్ జి ఐ



డా॥ వి. మథాయ్
M.S., D.N.B.
కోలోరెక్టల్ సర్జన్



డా॥ కె. రమేష్
M.D. (Paeds), MRCP (UK) MRCPCH (UK)
పిడియాట్రిక్ హెపటాలజిస్టు & జి ఐ



డా॥ చంద్రశేఖరరెడ్డి
M.D (Paed), D.M (Gastro),
మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు



డా॥ బల్బీర్‌సింగ్
M.S., FAIS
సర్జికల్ జి ఐ ల్యాప్రోస్కోపిక్ సర్జన్



డా॥ కె.శ్రీకాంత్
M.S., M.Ch. సర్జికల్
అంకాలజిస్టు & అప్పర్ జి ఐ సర్జన్



డా॥ ఎం. సి. బాలజీ
M.D, కన్సల్టెంట్ జి ఐ & ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టు



డా॥ అరూప్. జె. కలితా
M.D.
కన్సల్టెంట్ జి ఐ రేడియాలజిస్టు



డా॥కోన ఎస్.ఎల్.కుమారి
M.S., (Gen. Sur)
కన్సల్టెంట్ జి ఐ ల్యాప్రోస్కోపిక్ సర్జన్



డా॥కమలాకర్ నాయుడు
M.S., FRCS..
కన్సల్టెంట్ సర్జికల్ జి ఐ



డా॥ సుష్మా పాత్రా
M.D.
కన్సల్టెంట్ జి ఐ & లివర్ పాథాలజిస్టు



డా॥ బృందావని
M.Sc., Ph.D.
న్యూట్రిషనిస్టు



డా॥ వేణుగోపాల్
M.S., FRCS.
కన్సల్టెంట్ సర్జికల్ జి ఐ



డా॥ కె. చంద్రిక
M.S., (Gen, Sur)
కన్సల్టెంట్ సర్జికల్ జి ఐ

EMERGENCY 24 Hrs SERVICE



గ్లోబల్ హాస్పిటల్స్
ఎల్లవేళలా అత్యున్నత వైద్య సేవల కోసం సమిష్టి కృషి

9440434567 24 HRS GASTRO HELPLINE

లకడీకాపూల్, హైదరాబాద్ - 500 004 ఫోన్: 040 - 23244444 (10 లైన్లు) ఫ్యాక్స్: 23244455
ఇమెయిల్ : drveeraprasad@globalhospital.net వెబ్ సైట్ : www.theglobalhospital.com

గుర్తింపు : సి జి హెచ్ ఎస్, ఇ ఎస్ ఐ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎ పి ట్రాన్స్‌కో, ఆరోగ్య భద్రత, ఎఫ్.సి.ఐ మరెన్నో ఇతర సంస్థలు

(47వ పేజీ తరువాయి)

పారేశేవాడు కదా ఆ యువరాజు." సాలోచనగా అంది లహరి.

"ఛ! ఛ! ముద్దొచ్చే వాటిని లాలిస్తారు గానీ, ఎవరైన చంపేస్తారా! సరే! కథ విను. పారిపోతున్న ఆ చెవులపిల్లిని పట్టుకోవడం కోసం రాజసింహుడు, గుఱ్ఱాన్ని ఎక్కాడు. అడ్డంగా ముళ్లపొదలు, డొంకలూ" బంగారు రంగులో కాంతులీనుతున్న శరీరానికి ఒక్కో బంధం విడిపోతోంది. కథలోని రాజు పొదలూ, ముళ్ల చెట్లూ కత్తితో పెరికి పారేస్తుంటే, ఇలలో ఈ కోసల్ రాజుగారి చేతివేళ్లు నిమ్నోన్నతాల మీద అనవసరపు అడ్డంకుల్ని ఒక్కటొక్కటిగా తొలగిస్తున్నాయి.

"ఇంకా ఆ గులాబీరంగు చెవులపిల్లి చిక్కడం లేదు. కొండలు దాటాడు, గుట్టలు దాటాడు. గుబురు పొదల్లోంచి, చీకటి గుహల్లోంచి అలా అలా సాగుతూనే వున్నాడు." అతని శరీరం మరింత చేరువయ్యింది. నున్నటి నడుమును దాటిన చేతులు, వలుచని ఉదరం మీది కుచ్చిళ్లను సర్దుతున్నాయి. లహరి ఒంటిమీద గుట్టల్నీ, లోయల్నీ దాటుతున్నాడు కోసల్.

"ఇంతకీ ఏమయింది? దొరికిందా చెవులపిల్లి?" కథలో పూర్తిగా లీనమయ్యింది లహరి.

"అంత తొందరగా చిక్కుతుందా! ఎంత కష్టపడాలి? నెమ్మదిగా కత్తి తీసాడు రాజు" చిలిపిగా చూస్తున్నాడు చందమామ, తనూ ఆ కథ వింటూ, కిటికీలోంచీ.

యవ్వనపు పొంగు పరవళ్లు తొక్కుతుంటే, మిగిలిన ఆ ఒక్క ఆచ్ఛాదనా జారిపోయింది కోసల్‌కి.

"అయ్యో! కత్తి ఎందుకండీ! ఆ ముద్దుల కుందేల్ని చంపేస్తారా" ఒంటిమీది చీర జారిపోయింది. ముక్కుపుడక మెరుపులో అతని ప్రతిబింబం కనిపిస్తోంది.

"అబ్బా! అందుకోసం కాదు. అడ్డొచ్చిన చెట్లని, పొదల్ని నరికి పారెయ్యడానికి. సరే గుఱ్ఱం వేగంగా సాగిందా! ఇలా అన్నమాట" రౌతు గుఱ్ఱం ఎక్కాడు. వెన్నముద్దల వగ్గాలు మెత్తగా పట్టుకున్నాడు.

కోర్కెల గుంపు శరీరాన్ని చుట్టేసింది కోసల్‌కి. ఉఛ్వాస, నిశ్వాసలు అల్లిబిల్లిగా ఆమె మెడ ఒంపుని తాకుతున్నాయి.

"అలా గుఱ్ఱం సాగుతూనే వుంది. దౌడు తీస్తూనే వుంది. చెవులపిల్లి అందకుండా పారిపోతూనే వుంది. ఇంతలో, దారిలో ఓ మడుగు అడ్డొచ్చింది."

వెన్నెల అందంగా సిగ్గుపడింది. అపరంజిలాంటి లహరి శరీరమ్మీద తనను తాను చూసుకుని. అప్పుడే పుట్టిన పాపాయిలా, అంత స్వచ్ఛంగా, స్వేచ్ఛగా లహరి.

"ఊ! అప్పుడు" అతన్ని పక్కకి తొలగించడానికి ప్రయత్నిస్తూనే అడిగింది.

"ఏముందీ! రాజు కాస్తా చటుక్కున ఆ మడుగులోకి ఇలా దూకేశాడు." రసదృష్టి జరగబోతోంది. శృంగార కావ్యంలో సన్నివేశం పతాకస్థాయిని అందుకుంది. జలతారు మేనిమీద, నులివెచ్చని అతని పెదవులు అమృతధారల్ని కురిపిస్తున్నాయి.

"నాకు సిగ్గు బాబూ! నేను చూళ్లేను" మబ్బుచాటుకి తప్పుకున్న చుక్కకోసం తనూ తప్పుకున్నాడు చందమామ.

పాన్పు మీది పూవులు, తృప్తిగా నవ్వాయి నలిగిపోతూ కూడా.

"ఎంత దుర్మార్గులో. కథ అని చెప్పి ఇంత నాటకం ఆడతారా" పెదవి మీది గాటుని వేళ్లతో అద్దుకుంటూ అంది లహరి, చిరుకోపంగా.

"ఎంత మాటన్నావు! కథని ప్రాక్టికల్‌గా చూపించానంతే. మరి, కథ క్లైమాక్స్ వినూ." అలసిపోయిన ఆమె శరీరాన్ని నిమురుతూ అన్నాడు కోసల్.

"నేనేం వినను" అటు తిరిగింది లహరి.

"ఎటు తిరిగినా తిప్పలు తప్పవు తమకి. వినండి కథ మరి. ఆ బుజ్జి కుందేలు దొరికింది రాజుగారికి. ముట్టుకోంగానే ఇదిగో ఈ అందాల లహరిలా మారిపోయింది." ముంగురులు కప్పేసిన నుదుటిని మెత్తగా ముద్దాడాడు కోసల్.

నవ్వింది లహరి, తన్మయంగా అల్లుకుపోతూ.

"మరిప్పుడు ఇంకో కథ చెప్తానన్నమాట" చిక్కటి కౌగిలిని మరింత బిగించి చెప్పాడు కోసల్.

"అందరి జీవితాల్లోనూ, మరువలేని, మరపురాని అనుభూతులు నింపే రసవత్తరమైన రాత్రి తొలిరాత్రి. ఆ తొలిరాత్రిని అంశంగా తీసుకుని రూపొందించి ఈ శుభరాత్రి కార్యక్రమం ఇంతటితో సమాప్తం" రేడియోలోంచి అనౌన్సర్ వీడ్కోలు తీసుకున్నాడు గంభీరంగా.

"అమ్మా! శుభరాత్రి అయిపోయిందే! రేడియో కట్టెయ్యనా" కావాలనే పెద్దగా అని రేడియో స్విచ్ ఆఫ్ చేసింది గది బయట చిత్కళ.

గదిలో మరో కథ మొదలైంది. ఇంకా మనమెందుకూ ఇక్కడ? ఇహ పోదాం రండి. ■

## సెక్సీ రంభతో మినీ ఇంటర్వ్యూ

దక్షిణాదిలోనే కాకుండా, హిందీలోనూ చేస్తున్నది రంభ. 'ఘర్‌వాలీ-బాహర్‌వాలీ, జుడ్వా, క్యాం కీ మైం ఝూఠ్ నహీం బోల్‌తా'లతో పాటు దాదాపు ఆరు హిందీ చిత్రాల్లో చేసిన రంభ, ఇప్పుడు 'దుకాన్'లో చేస్తున్నది.

**ఇందులో ఎలాంటి పాత్ర?**

"సెక్స్ వర్కర్ పాత్ర. బనారస్ నుంచి ముంబయికి వచ్చిన మామూలు అమ్మాయి, క్రమంగా ఎలా మారుతుందో ఈ చిత్రం చూపుతుంది. గ్లామరస్‌గా కనిపించటం కన్నా హీరోయిన్లకు మరో పనుండదు అనే వారిని నా నటనతో అప్రతిభులను చేస్తాను. ఈ చిత్రం హిట్టవుతుందనీ, నాకు అవార్డు వస్తుందనీ కూడా



ఆశిస్తున్నాను."

**హిందీరంగం రంభకు అచ్చిరాలేదా?**

"అలాంటిదేమీ లేదు. సౌత్‌లో తమిళ-మలయాళచిత్రాలున్నాయి. నా సొంత చిత్రం కూడా వుంది. కానీ నేను హిందీరంగాన్ని మాత్రం వదలను. ఎక్కువ చిత్రాలు కాదు, మంచి చిత్రాల్లో చేయుటం నా లక్ష్యం. ఇప్పుడు హిందీ కూడా నేర్చేసుకున్నాను. హిందీ చిత్రాల్లో చేయుటం మరింత సులువైపోతుంది."

**హీరో గోవిందతో రంభది ఎలాంటి స్నేహం?**

"అతను మా ఫామిలీ ఫ్రెండ్. చెన్నయ్‌కి వచ్చినప్పుడల్లా మా ఇంట్లోనే దిగుతారు. మా ఇద్దరితో పాటు మా రెండు కుటుంబాలు కూడా మంచి స్నేహంతో వున్నాయి. గోవింద నటించేటప్పుడు నూటికి నూరు పాళ్లూ ప్రొఫెషనల్. నేనాయనతో కలిసి చేశాను."